Regd. No. H.N.L. 18

26-3-1993 సంపుటి 12 సంచిక : 64 పుటలు :13 వెల రు. 2.00

# కాసు ఆశ అడియాసే అయింది!

ఢిల్లీలో అర్జున్‌సింగ్ తోక ముడిచేయడంతో, ఆంధ్రనుంచి పివిపై కారాలు మిరియాలు నూరుతుండిన వారినందరిని నిరుత్సాహం ఆవరించింది. పివిపై కక్షవున్న వారందరూ అర్జున్‌సింగ్‌ను ఒక అవకాశంగా వాడుకోవాలని భావించారు. ఫోతేదార్ హైదరాబాదుకు వచ్చి వెళ్లడంతో వారికి ఎక్కడలేని ధైర్యం వచ్చింది. వార్ధక్యంతో ఇల్లు వదలి బయటకు రాని కాసు బ్రహ్మానందరెడ్డి గారు కూడా విమానమెక్కి ఢిల్లీలో వాలాలనుకున్నారు. ఫోతేదార్ కూడాఎవరిని సమావేశంలో పివికి వ్యతిరేకంగా ఆయన చేతనే తీర్మానం ప్రతిపాదింపజేయాలను కొన్నారు. అదే జరిగితే తనకు దేశ వ్యాప్తంగా తగిన గుర్తింపు లభిస్తుందని కాసు ఆశపడ్డారు. అప్పుడా ఆశ నిరాశ అయింది. అసలు ఢిల్లీ ప్రయాణమే మానుకోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిణామంతో చింతామోహన్ వంటి వారూ విరసపడిపోయారు. ఆంధ్రనుంచి అసమ్మతి రాగాలాలపించేవారు ఎవరూ వుండక పోవచ్చుని ఇప్పటి అంచనా! పరిస్థితి సానుకూలపడేసరికి, ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి కూడా రిలీఫ్ ఫీలౌతున్నారు. రాష్ట్రంనుంచి ఎమ్మెల్యేలలో అలుకలు, అసంతృప్తులు వుంటే వారిని బుజ్జగించే భారం ఆయనపై

కొరవ 7 వ పేజీలో

జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట రామానాయుడు

# కొండపల్లి అరెస్ట్‌తో పోలీస్ ప్రతిష్ట పెరిగింది!

పీపుల్స్‌వార్ అధినేత కొండపల్లి సీతారామయ్య అరెస్ట్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని ఆనందంలో ముంచెత్తింది. డిఐజీ వ్యాస్ హత్య, రణదేవ్ ఏడుదలతో కుంగుతిన్న పోలీసు శాఖ ప్రతిష్ట ఈ అరెస్ట్‌తో పునఃప్రాభవం పొందింది. పీపుల్స్ వార్‌పై సీతారామయ్య పట్టుకోల్పోయి నప్పటికీ, తెలంగాణాలో ఆయన అనుచరుల సంఖ్య క్షీణించినప్పటికీ ప్రజలలో నక్సలిజానికి పర్యాయపదంగా భావింపబడే నాయకుడాయన. అందువల్లే ఆయన అరెస్ట్‌కు అంతప్రాధాన్యత.

సీతారామయ్య కావాలనే పోలీసులకు దొరికిపోయాడన్న ప్రచారం సరైనదిగా కన్పించదు. పోలీసు వలపన్నివున్నదని తెలిసీ స్వగ్రామానికి రాకపోకలు సాగించడం, అంగరక్షకులతోడు లేకుండా గడపడం, గుడివాడ సమీపంలో వున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చినా అక్కడినుంచి తరలిపోయే ప్రయత్నం చేయకపోవడం ఆయన అరెస్ట్ స్వచ్ఛందంగా జరిగిందనే అభిప్రాయాన్ని కల్గిస్తున్నాయి. కాని సీతారామయ్య వ్యక్తిత్వం తెలిసినవారు దీనిని నమ్మలేరు. తన కుటుంబం యావత్తు తన కళ్లముందే అంతరించిపోతున్నా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చలించక నిల్చిన ధీరోదాత్తుడు సీతారామయ్య. అటువంటివారు మెత్తబడి పోలీసుకు లొంగిపోయే నిర్ణయం తీసుకుంటాడని విశ్వసించలేము. ఏమైతేనేమి, ఆయన అరెస్ట్ పోలీసు శాఖకు నైతిక విజయం క్రిందే లెక్క. బిజెపి శ్రీసుబ్బారెడ్డి నక్సలైట్ల సమస్యను స్వయంగా పర్యవేక్షిస్తున్నప్పటి నుంచి వారిపై పోరులో పోలీసులదే పైచేయి అవుతున్నది. ఈ ఉత్సాహంతో మరింత ఉధృతంగా నక్సలైట్ల వేట కొనసాగవచ్చునని భావిస్తున్నారు.

నక్సలైట్ల దగ్గర ఈనాటికీ అత్యంత ఆధునిక ఆయుధా లున్నాయి; సుశిక్షితులైన, సిద్ధాంతంకోసం ప్రాణమిచ్చే కార్యకర్తలున్నారు. పార్టీని నడిపించే అగ్రనాయకులు నిమ్మలూరు భాస్కర్, గణపతి లిద్దరూ అండర్‌గ్రౌండ్‌లోనే వున్నారు. ఈ పరిస్థితులలో ఒక్క సీతారామయ్య అరెస్ట్‌తో ఉద్యమం నీరసపడిపోతుందని భావించడం పొరపాటు.

> ## పార్కిన్ సన్ డిసీజ్ అంటే?
>
> కొండపల్లి సీతారామయ్య పార్కిన్‌సన్ వ్యాధి పీడితుడు. ఇది నరాలకు సంబంధించిన జబ్బు. ఈ వ్యాధి సోకిన వారికి స్వయం నియంత్రణ వుండదు. ఎడమవైపుకు తిరగడానికి ప్రయత్నిస్తే కుడివైపుకు పడుతుంది పాదం. శరీరమంతా వణుకు ఏర్పడుతుంది. ఈ వ్యాధికి మందులున్నాయి. పూర్తి చికిత్స వీలౌతుంది. అజ్ఞాత వాసంలో వుండబట్టి, ఆయనకు మందుమాకులు సక్రమంగా తీసుకునే వీలువుండదు. అప్పుడు ఈ జబ్బు వసుమౌతుందనే అంటారు.

ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డి, మంత్రిణి శ్రీమతి మాగంటి వరలక్ష్మి తనకు లక్షరూపాయల లెక్కన విరాళం ఇవ్వజూపారని సీతారామయ్యచేసిన ప్రకటన ప్రజలలో ఆశ్చర్యం కల్గించింది. మన రాజకీయ వాదులు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఎవరితోనైనా రాజీపడడానికి సిద్ధ మౌతారనడానికి ఈ ప్రకటన సాక్ష్యం. సీతారామయ్యతో మాట్లాడడానికి విలేఖరులనింకా స్వేచ్ఛగా అనుమతించడంలేదు. అది వీలైతే ఆయన నుంచి మరిన్ని ఆశ్చర్యకర వాస్తవాలు వెలికి రాగలవని భావిస్తున్నారు.

* * *

రాయచోటి ఉప ఎన్నిక ఫలితం ఎటూ వూహించలేకుండా వుంది. పాణ్యం విషయంలో ఎవరికీ, ఎటువంటి అనుమానమూ లేదు. విజయభాస్కరరెడ్డి అక్కడికసలు ప్రచారానికి వెళ్లడమే మానుకున్నారు. మంత్రులెవరినీ వెళ్లనివ్వలేదు. అక్కడి గెలుపుపట్ల ఆయన విశ్వాసం అటువంటిది. అయితే

కొరవ 7 వ పేజీలో

ఫోన్: 23538

NCS కోచింగ్ ఇన్‌స్టిట్యూట్

రోహిణి నగర్, ముత్తుకూరు రోడ్డు నెల్లూరు – 524 003

EAMCET–93

షార్ట్‌టర్మ్ కోచింగ్

ఇంజనీరింగ్ మరియు మెడికల్ ప్రవేశ పరీక్షలకు 16.4.1993 నుండి క్లాసులు ప్రారంభం

* ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలు

* అనుభవజ్ఞులు మరియు ప్రతిభావంతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహించ బడును

* బాల బాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి గలదు

డేస్కాలర్లకు ప్రవేశము గలదు

24 3 93 నుండి అడ్మిషన్లు ప్రారంభం

పూర్తి వివరాలకు NCS ఆఫీసు నందు సంప్రదించండి

కె.యస్. రావు

కరెస్పాండెంట్

# ఎర్రచందనంస్మగ్లింగ్ఎవరాపినా ఆగదు !

ఎర్రచందనం స్మగ్లింగ్ జిల్లాలో అత్యంత లాభదాయకమైన అక్రమ వ్యాపారంగా మారిపోయింది. దీన్ని స్మగ్లింగ్‌కు తన మార్చి. ఈ స్మగ్లింగ్‌కు రాపూరు, వెంకటగిరి ప్రసిద్ధి చెందుతున్నాయి. ఫారెస్ట్ అధికార్లు దాడులు ఎంత గట్టి. స్మగ్లర్లు కొత్త కొత్త మార్గాలు వెతుకుతున్నారు. మొన్నీ కరోజ రాపూరు డివిజన్లో ఫారెస్ట్ రేంజర్ శ్రీ అలీఖాన్, ఫారెస్టర్ శ్రీ కె. భాస్కర రెడ్డి తోటపల్లి, కృష్ణాపురం గ్రామాల దగ్గర తెలుగు గంగ కాలువలో వెతికితే — 160 దుంగలు దొరికాయట. వీటి విలువ 5 లక్షల పై మాటే.

స్మగ్లింగ్ వల్ల రాపూరు అడవుల్లో ఎర్రచందనం అదృశ్యమై పోతూంది. స్మగ్లర్లు తెలివిగా ఆయా గ్రామాలలోని రైతులను, కూలీలను ఇందులో భాగస్వాములను చేయడంతో వాటిని పట్టుకోవడం అసాధ్యంగా పరిణమిస్తుంది. రాత్రి పూట వైర్లు వరకు బావుల్లో, అడవుల్లోని తుప్పల్లో, గడ్డి వాముల్లో దాచి పెడుతున్నారు. స్థానికుల ప్రమేయం ఉండడంతో అధికారులకు సమాచారం అందడం లేదు. గ్రామాలలో స్మగ్లర్లకు ఆశ్రయం, సహకారం లభిస్తున్నాయి.

**జిల్లావార్తలు**

చట్టాన్ని మరింత కఠిన తరం చేసి, సహకరించే స్థానికుల పై కూడా గట్టి చర్యలు తీసుకొని భయపెడితే తప్ప, ఈ స్మగ్లింగ్‌ను ఆపడం ఎవరి తరమూ కాదు.


## రాపూరు కాలేజికి సైన్సు కోర్సు, హాస్టలు

రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వచ్చే జూన్ నుంచి సైన్సు కోర్సులు ప్రవేశ పెడుతున్నారు. ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి ఇందుకు అనుమతి మంజూరు చేశారట. మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి హామీ ఇది. ఇప్పుడు నెరవేరింది. జనార్దన రెడ్డి గారు మాట ఇచ్చిన హాస్టలు వసతిని మాత్రం ఆయనే మంజూరు చేసి వెళ్లారు. అది ఈ ఏడాది ప్రారంభమౌతుంది.

15 తేది జరిగిన కాలేజి విద్యార్థి సంఘం వార్షికోత్సవ సభలో ఎమ్మెల్యే శ్రీ నువ్వుల వెంకట రత్నం నాయుడు ఈ విషయం చెప్పారు. సైన్సుతో పాటు, ఫారెస్ట్ కోర్సు ప్రవేశ పెట్టడానికి కూడా అనుమతి తేవాలని ప్రిన్సిపల్ కోరారు.

కొరవ 8 వ పేజీలో


# We wouldn't want you to under-estimate the value of a pig-iron scrip to your portfolio . . .


The high iron-ore content Bellary - Hospet mines supplying to S.I.L. Plant located close by.

Public Issue of 1,54,00,000 Equity Shares of Rs. 10/- each for cash at par aggregating Rs. 15,40,00,000/-.

**ISSUE HIGHLIGHTS**

• Project for the manufacture of 1,20,000 TPA of Pig Iron. Project appraised by IDBI. • Technical know-how from M/s. TATA KORF ENGINEERING SERVICES LIMITED covering performance guarantees for production. • Project ideally located (Anantapur District, A.P.) close to both raw material sources and the consumption centres. • Location being most backward area entitled to various incentives i.e. subsidy and interest free sales tax loan. • Entire plant and machinery being sourced from indigenous sources. • Captive source of power utilising waste Blast Furnace Gas meeting the total power requirements. • Demand far ahead of supply. • Commercial production is expected by August, 1993. • Tax benefits under sections 80L and 80M of I.T. Act. • Easy liquidity-listing proposed at Hyderabad, Bombay, Ahmedabad and Madras Stock Exchanges.

**RISKS AS PERCEIVED BY THE MANAGEMENT**

• The cost of one basic input, coke, which is to be imported is exposed to exchange fluctuations which could affect the profitability projections. Normally there would be a corresponding increase in the price of the pig-iron, for any increase in the price of imported coke, these fluctuations may not affect the overall profitability. • Despite huge demand and supply gap for pig-iron, competition is not ruled out. • The company is promoted by first generation entrepreneurs. • The company has not yet obtained formal sanction from the State Electricity Board in respect of the power required for the project. However, Andhra Pradesh State Electricity Board has already issued feasibility report and the company does not expect any problems in obtaining the formal sanctions. It may also be added that the company has a captive source of power utilising its waste Blast Furnace Gas meeting the total power requirements. In addition two D.G. Sets of 1000 KVA each are also being installed as standby. • State Government subsidy of Rs. 20 lakhs forming part of means of financing the project is yet to be received by the company.

**Biggy Issue**

**OPENS ON : 6th APRIL 1993**

**ON APPLICATION Rs. 5/-**
**ON ALLOTMENT Rs. 5/-**

LEAD MANAGERS TO THE ISSUE

**SBI CAPITAL MARKETS LTD.,**
Road No. 1,
Banjara Hills, Hyderabad - 500 034.

**STATE BANK OF HYDERABAD**
Merchant Banking Division,
Gunfoundry,
Hyderabad - 500 177.

CO-MANAGERS TO THE ISSUE

**CRB CAPITAL MARKETS LTD.**
DBS House, 1st Floor, Mazban Road,
Fort, Bombay - 400 001.

**BANK OF BARODA**
Khairatabad,
Hyderabad - 500 004.

**INTER CORPORATE FINANCIERS & CONSULTANTS LTD.**
623-A, Shanti Bagh Apartments,
Begumpet, Hyderabad - 500 016.

REGISTRARS TO THE ISSUE

**BEEKAY CONSULTANTS PVT. LTD.**
B-20, Madhura Nagar,
S.R. Nagar Post, Hyderabad - 500 038.

If the company does not receive minimum subscription amount of 90% of the issue including devolvement of underwriters if any within 120 days from the date of opening of the issue, the company shall refund entire subscription amount within 128 days, with interest for delay beyond 78 days from the date of closure of the issue as per Section 73 of the Companies Act, 1956.

PROJECT APPRAISED AND FINANCED BY IDBI

PIG-IRON SHARE AT PAR

**SATHAVAHANA ISPAT LIMITED**

Regd. Office : 314, Sri Ramakrishna Towers, Nagarjuna Nagar, Ameerpet Hyderabad - 500 873.

A HIGH-DEMAND PRODUCT. A HIGH-VIABILITY PROJECT.

Sobhagya

## జిల్లావార్తలు

### కావలిలో అపోలో గోల్డు కార్డు

నెల్లూరు అపోలో ఆస్పత్రి ప్రవేశ పెట్టిన గోల్డు కార్డు పథకాన్ని 21 తేది కావలిలో ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీ కలికి యానాది రెడ్డి దీనిని లాంఛనంగా ప్రారంభించారు. అపోలో ఆస్పత్రి ధనికులకే పరిమితం కాకుండా పేదలకూ ఉపయోగ పడాలని, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారాయన. జిల్లా స్థాయిలో ఇంతటి ఆధునిక వైద్య వసతులు, పరికరాలతో ఆస్పత్రి నెలకొల్పడం దేశంలో మరెక్కడా జరుగలేదని అపోలో మెడికల్ డైరక్టర్ డాక్టర్ సిఎస్ రెడ్డి అన్నారు. గోల్డు కార్డు ఖరీదు వెయ్యి రూపాయలు. కార్డు పొందిన వారి కుటుంబసభ్యులకు దేశంలోని అన్ని అపోలో ఆస్పత్రులలో ఐదేళ్ల లోపల 3 వేల వరకు ఫీజుల్లో రాయితీలు ఇస్తారు; ఆ తర్వాత వెయ్యి రూపాయలు తిరిగి ఇచ్చేస్తారు.

అపోలో ఎం.డి. డాక్టర్ వి. గోపాల రెడ్డి, సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీ ఎన్. నాగేంద్ర ప్రసాద్, కావలి టౌన్ డిఎస్పి శ్రీ మాచర్ల రావు తదితరులు మాట్లాడారు.

### రాముడు పాళెంలో కలరాకు బాలికల బలి

ఇందుకూరు పేట మండలం రాముడుపాళెంలో ఇద్దరు పేద బాలికలు కలరా వ్యాధికి గురై చనిపోయారు. పరమాడి నిర్మల (7), ఐద్వేలు ప్రతిభ

5 సంవత్సరాల)

(5) అనే పసి పిల్లలు కలరాకు బలైనారు. ఈ చావులు సంభవించినపుడు ఎఎన్ఎం గ్రామంలోనే వున్నదట. కానీ ఆమెకు విషయం తెలియనే లేదు. పైపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుక వెళ్లి, చూసే దిక్కు లేక యముడొచ్చి ఆ పిల్లలిద్దర్నీ తరలించుక వెళ్లారు.

పైపాటు ఆస్పత్రి అధ్వాన్న స్థితి గురించి అలజడిగా వుంది. డిఎం అండ్ హెచ్ ఒ దృష్టికి రాలేదా?

### రాపూరు పరీక్షలు— ఐదుగురు డీ బార్

రాపూరు జూనియర్ కాలేజిలో 10 తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. గొడవలు, గందర గోళాలు లేవు. రాపూరు పిల్లలతో పాటు, దామారు, కండ్లేరు డ్యాం స్కూళ్ల విద్యార్థులు కూడా అక్కడే పరీక్షలు వ్రాశారు. కాపీలు కొడ్తుండిన ఐదుగురు విద్యార్థులను డిబార్ చేసినట్లు ఎగ్జామ్స్ సూపరింటెండెంట్ శ్రీ పివి కృష్ణయ్య తెలియజేశారు.

### మిమిక్రీలో మేటి జోనాథన్

గ్రామీణ ప్రాంతంలోని ఒక సామాన్య కుటుంబంలో పుట్టినా స్వయం ప్రతిభతో విద్యారంగంతోపాటు మిమిక్రీ కళలో అంచెలంచెలుగా ఎదిగి రాణిస్తున్న యువ కళాకారుడిగా సి. జోనాథన్‌ను చెప్పవచ్చు. 1992 అక్టోబరు 22 తేది న్యూఢిల్లీలోని ఆంధ్రాభవన్‌లో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ లలిత్ మోహన్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రత్యేక కార్యక్రమంలో ఆహూతులైన ప్రముఖ ప్రేక్షకుల ముందు అబ్బురపరిచే అంశాలతో మిమిక్రీ కళను ప్రదర్శించి ప్రశంసలు పొంది ఒక్కసారి పేరు గాంచినా, దీని వెనుక ఎన్నో ఏండ్లుగా అహర్నిశలు పడిన శ్రమ, పట్టుదల కూడా వున్నాయి. 1962 సంవత్సరం వార్డ్ రాజపాళెంలో పుట్టిన సి. జోనాథన్ 10 తరగతి వరకు స్వగ్రామంలోనే చదువుకొన్నారు. డిగ్రీని నెల్లూరు సర్వోదయ కళాశాల చదువుతున్న సమయంలో 1982 జరిగిన కాలేజి వార్షికోత్సవ సభకు విచ్చేసిన సినీదర్శకులు సి.ఎస్.రావు, రాజసులోచన దంపతుల ముందు తొలిసారి మిమిక్రీ ప్రదర్శన ఇచ్చి బహుమతి అందుకోవడంతో కళారంగంలో ఇంకా పైకెదగాలన్న కోరిక తొలిసారిగా కల్గింది. అప్పటి నుండి ఇక వెనుతిరిగి చూడలేదు. మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలతో కలుపుకొని ఇప్పటికి 700 పైగా ప్రదర్శన లిచ్చారు. 1986 వర్సిటీస్థాయి పోటీలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి, అదే సంవత్సరం నెల్లూరు జె సీస్ క్లబ్ చేత 'అవుట్ స్టాండింగ్ యంగ్ పర్సన్' అవార్డు కూడా అందుకొన్నారు. 1988 జిల్లూరు ఫ్రెండ్ కల్చరల్ అసోసియేషన్ చేత సన్మానం 1989లో ప్రొద్దుటూరు సాహితీ సమితి చేత ఉత్తమ కళాకారుడుగా సినీనటి హాస్యనటి శ్రీలక్ష్మి చేతుల మీదుగా సన్మానం అందుకొన్నారు. కావలి పి.జి. సెంటర్‌లో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. పూర్తిచేసి ప్రస్తుతం పి.హెచ్.డి. చేస్తున్న జోనాథన్ తన అభివృద్ధి పి.జి. సెంటర్ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ జి. రాఘవరెడ్డి ఎంతగానో ప్రోత్సహించినట్లు చెబుతారు. అసభ్యత తావుకాని విధంగా కుటుంబ సమేతంగా కాసేపు నవ్వుకొనే రీతిలో మిమిక్రీ కళ ప్రదర్శించే ఈయన అంశాల్లో ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిన నాయకుల గొంతులను అనుకరించే తీరు అందరిని ఆకట్టు కొంటుంది. స్వర్గీయ రాజీవ్ గాంధీ అంటే అపరిమిత అభిమానం చూపే జోనాథన్ ఆయన ముందు ప్రదర్శన ఇవ్వాలన్న కోరికను నెరవేర్చుకోలేక పోయినందుకు బాధపడుతుంటారు. రంగంలో చిన్నవాడైన ముందు ముందు మిమిక్రీ కళ మరింత పైకెదిగి జిల్లాకు పేరు తెస్తారని ఆశిద్దాం.

### శాంతి సందేశం

పి.ఇ. సత్యనారాయణ పట్నాయక్

క్రొత్త తెలుగు సంవత్సరం వస్తోంది
ఆహ్వానించరారండి
పాతమరణ భయాల్ని తుడిచేసి
కిర్నాప్, హత్యల్ని వదిలేసి
మానవత్వ మహోద్యమం
మళ్ళీ తెద్దాం రండి
అహింసా మేధావులంతా
కులమత కట్టాలపై
హింసాయుత మరణాలపై
మానవత్వ సమాధుల పై
కార్చిన వెచ్చని నెత్తురు
బందరాయి నీ గుండెను కరిగించకున్న
మానినాక!
బ్రతుకు ఆశించిన వాళ్లని
బలిగొనే ఆలోచన చేయక!

### మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా పాపకన్ను రాజశేఖర్ రెడ్డి

రాపూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా పాపకన్ను రాజశేఖర్ రెడ్డి 28 తేది ప్రమాణ స్వీకారం చేశారు. సహకార మార్కెటింగ్ అసిస్టెంట్ డైరక్టర్ పి. నాసర్ రెడ్డి చైర్మన్‌తో పాటు పాలక వర్గ సభ్యులచేత ప్రమాణ పత్రాలు చదివించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు జరిగిన సభలో రాపూరు శాసన సభ్యుడు నువ్వుల వెంకటరత్నం నాయుడు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో పుత్తడి అయ్యే వస్తువులను సేకరించి అమ్మి వాటి ద్వారా వచ్చే మొత్తంలో పక్కా భవనం నిర్మించవలసిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థాన ట్రస్టుబోర్డు చైర్మన్ పాపకన్ను జయచంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు కొమ్మి లక్ష్మయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పంచాంగము

**శుక్రమౌఢ్యమి**

తేది 28 ఆదివారము నుండి శుక్ర మౌఢ్యమి ప్రారంభము.

తేది 1 గురువారము శ్రీరామనవమి

**మార్చి తిథులు**

చైత్రశుద్ధ

త 27శనిచతుర్థిసా.గం.5.10వ
త28ఆదిపంచమిసా.గం.5.30వ
త29సోమషష్టిసా.గం.4.21వ
త30మంగళసప్తమిసా.గం.4.10వ
త31బుధఅష్టమిమ.గం3.35వ


**ఏప్రెల్ తిథులు**

త1గురునవమిమ.గం. 2.00వ
త2శుక్రదశమిమ.గం. 12.10వ

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ

---

# సంస్మరణ



## తిక్కవరపు దయాకర రెడ్డి గారు

పరమపదించి 31.3.93 తేదికి సంవత్సరం పూర్తవుతుంది.

### ప్రథమ వర్థంతి

సందర్భంలో వారిని సంస్మరిస్తూ, వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భార్య: తిక్కవరపు మహాలక్ష్మమ్మ

తల్లి: కృష్ణమ్మ    కుమారులు: ఆగామిరెడ్డి, శాంతికర్‌రెడ్డి

కోడళ్లు: శోభ, తారా

మనుమలు: సత్యజిత్, వరుణ్, పవన్

మనుమరాలు: అగజ

# ఆడవారి కష్టాలు అద్దంలో వలె చూపిన వనితా కళా జాత!

22 తేదీ జన విజ్ఞాన వేదిక వేదాల పట్టాభి రామిరెడ్డి వికాస మందిరంలో ఏర్పాటు చేసిన వనితా కళాజాత ఎట్టిణ మహిళలను బాగా ఆకట్టుకొంది. యుగాల ఆరంభం నుండి నేటి నవ నాగరిక సమాజం వరకు అతివలు అనుభవిస్తున్న కష్టాలు, నష్టాలకు దర్పణం పట్టాయి అక్కడి అపురూప కళారూపాలు. మందిరంలోకి అడుగిడగానే, ఎవరి రక్త మాంసాలతో ఈ సమాజాన్ని నిర్మించారు? అని తొలి పటం ప్రశ్నిస్తుంది. మహిళ గర్భం ధరించి మరో బాలికకు జన్మనిస్తే సరికి కుటుంబం మొత్తం ఈసడించు కోవడం, తమిళనాడులోని ఓ కుగ్రామంలో నోట్లో వడ్ల గింజ వేసి కిరాతకంగా చంపే దురాచారాన్ని ప్రతిబింబ జేశాయి కొన్ని చిత్రాలు. ప్రముఖమైన మూడు మత గ్రంథాల్లో స్త్రీని తక్కువ చేసి చెప్పి వున్న వ్యాఖ్యానాలు, సైతం సైతం ఒకింత బాధపెడతాయి. దేవదాసీల వ్యవస్థ, దేశంలో ఎవిమిది చోట్ల పోలీసుల దారుణ అత్యాచారాలకు గురైన మహిళల వివరాలను పొందుపరిచారు.

# నెల్లూరు సంగతులు

మాతృస్వామ్యం, పితృస్వామ్యం, వ్యవస్థలను చర్చించి స్త్రీకి స్త్రీయే శత్రువని తేల్చారు. సంఘ సంస్కరణోద్యమం, జాతీయోద్యమాలతో పాటు, తెలంగాణా పోరాటం, చిప్కో ఉద్యమంలో మహిళల తెగువకు కొన్ని చిత్రాలు దర్పణం పట్టాయి. స్త్రీల పై చట్టాలు చూపిన వుదాసీనతను ఎత్తిచూపేందుకు మధుర వేసును సోదా హారణగా వివరించారు. రంగనాయకమ్మ, చలంల సాహిత్యం కూడా చోటు చేసుకుంది.

ఆమెతో ఒక్క రాత్రి
పంచుకోవడానికి
ఆమె నిన్ను డబ్బులడిగింది
నువ్వామెను వేశ్య అన్నావ్
ఇప్పుడు...
నాతోని జీవితం పంచుకోవడానికి
నేను పెద్ద కట్నం ఇచ్చుకున్నాను
నిన్నేమని పిలవాలి?

అని నేటి యువతను ప్రశ్నిస్తూ వున్న కవిత నేటి యువతలో ఆలోచన కల్గిస్తే, జాత పెట్టిన లక్ష్యం నెరవేరినట్లే!

## మహిళా పాలిటెక్నిక్ వార్షికోత్సవం

నేటి తరం మహిళల్లో నానాటికి ఎక్కువవుతున్న మ్యాచింగ్ బ్లౌజ్, శారీ, చెప్పుల సంస్కృతిని మహిళలు విడనాడి తరతరాలుగా కొనసాగుతున్న దురాచారాలనుమట్టు బెట్టను ముందుకు రావాలని నెల్లూరు టి.యి.డి కళాశాల ప్రిన్సిపాల్ పి. భీమన్న హితవు చెప్పారు. 22 తేదీ సాయంత్రం అత్యంత ఆహ్లాద భరిత వాతావరణంలో జరిగిన దర్గామిట్టలోని గవర్నమెంటు మహిళా పాలిటెక్నిక్ వార్షికోత్సవంలో ఆయన ప్రధాన వుపన్యాసం చేశారు. మతం మగువలను బోపిడికి గురిచేసింది. వ్యవస్థకు పురుషుడు బానిసైతే, స్త్రీ. వ్యవస్థ కీ పుర ుషునికీ— బానిస. రా చైతన్యం, వృత్తి నైపుణ్యాన్ని వృద్ధి చేసుకొని ముందడుగు వేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ టి. కృష్ణమూర్తి తన వార్షిక నివేదికలో 1984లో రెండు కోర్సులతో స్టోన్‌హౌస్‌పేటలో ఒక అద్దె భవనంలో పాలిటెక్నిక్ ప్రారంభమయ్యిందని మునిసిపాలిటీ 87 లో దర్గామిట్టలో స్థలం మంజూరు చేయడంతో 46 లక్షల రూపాయల ఖర్చుతో భవన నిర్మాణం చేపట్టి 89లో ప్రారంభించారని కొత్తగా మంజూరైన 38 లక్షల రూపాయలతో హాస్టల్ భవనం అదనపు అడ్మినిస్ట్రేటివ్ బ్లాకును నిర్మించి మోడల్ పాలిటెక్నిక్‌గా గుర్తింపు తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథి, జిల్లా అటవీ శాఖాధికారి శ్రీఎం. రామ్‌ప్రసాద్ సుమతీ శతకం, శ్రీనాథ కవిత్వంలోని కొన్ని అంశాలను తీసుకొని ఆకట్టుకొనే విధంగా ప్రసంగించారు. విద్యార్థి సంఘ నాయకురాలు కుమారి టి. శశికళ ఇన్‌డోర్ స్టేడియం, నీటి వసతి, వెయిటింగ్ హాల్, కాలేజ్ బస్ ఏర్పాటు చేయాలని కోరింది. సభానంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో శ్రీ భీమన్న, రామప్రసాద్‌తో పాటు, పాలిటెక్నిక్ మాజీ ప్రిన్సిపాల్ రొటేరియన్ బలరామిరెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం జరిగిన విచిత్ర వేషధారణ పోటీల్లో పిచ్చిదానిగా నటించిన కె. అనిత అనే విద్యార్థిని సభా ప్రాంగణమంతా కలకలం సృష్టించింది. తెలుగు పెళ్లి కూతురుగా ఎం. మైథిలి చక్కగా సరి పోయింది. సంప్రదాయ నృత్యంలో సుచిత్ర రాణించగా, ఫోక్ డాన్స్‌లో వరలక్ష్మి, జ్యోతి, రూపిణి, వినయ, కవిత ప్రతిభ చూపారు. అనంతరం స్త్రీ సమస్యలకు అద్దంపట్టే విధంగా రోహిణి నాటకం ఆలోచింప జేసింది.

## కుటుంబ నియంత్రణ లక్ష్యాన్ని సాధిస్తాం

మార్చి నెలాఖరు నాటికి జిల్లా మొత్తం మీద చేయ తలపెట్టిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల లక్ష్యాన్ని సాధించ గలమన్న ఆశాభావాన్ని జిల్లా వైద్యాధికారి జి.సి. నారాయణ 11 తేదీ వ్యక్తపరిచారు. జిల్లాకు కేటాయించిన 21 వేల ఆపరేషన్లలో 40 కేంద్రాలుగా చేసుకొని ఇప్పటికి 16 వేలు పూర్తి చేసినట్లు చెబుతూ వీటిని చేయించు కొన్నవారికి ఇది వరకు ఇస్తున్న ప్రోత్సాహక బహుమతిని 125 రూపాయల నుండి 200 కు పెంచినట్లు తెలిపారు. ఆపరేషన్లు చేయించు కొనేందుకు ఇతర ప్రదేశాలకు వెళ్లే మహిళలకు ఆర్టీసి బస్సులలో వుచితంగా ప్రయాణం చేసేందుకు పాసులుకూడా ప్రయోగాత్మకంగా ఇచ్చేందుకు కలెక్టరు ఎంతగానో సహకరించారని; అదే విధంగా పల్లు స్వచ్ఛంధ సంస్థలు ప్లేటు, గ్లాసు ఇచ్చినట్లు వైద్యాధికారి వివరించారు.

## విగ్రహాలు దొరికాయి

దండువారి వీధిలోని నృసింహస్వామి దేవస్థానం నుంచి ఐదేళ్ల క్రితం చోరీ అయిన ఉత్సవ మూర్తుల విగ్రహాలు దొరికాయి. దొంగలు ..ట్టుబడ్డారు. పంచలోహాలు, బంగారు పూత కల్గిన ఈ విగ్రహాల ఖరీదు ఐదు లక్షల పై మాటే.


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా ‘టాప్‌సీల్’ తో నాణ్యతకి సంబంధించిన IS చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన మ: ట్సుషిట ఎలక్ట్రిక్– జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.

